

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



- తెలుగుజాతి ఉన్నంత వరకూ నిలిచి ఉంటుంది
- తెలంగాణ గడ్డపై టీడీపీకి పూర్వవైభవం తెస్తా
- తెలుగు రాష్ట్రాలు రెండూ.. నాకు రెండు కళ్లు
- మనం సాధించిన అభివృద్ధే ఇక్కడ కొనసాగుతోంది
- మళ్లీ జన్మంటూవుంటే తెలుగుగడ్డపైనే పుడతా
- టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు ఉద్వేగం

ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ అగ్రనేతకు ఘనస్వాగతం

# టీడీపీ అజరామరం



తెలుగుజాతి ఉన్నంత వరకూ తెలుగుదేశం పార్టీ నిలిచి ఉంటుంది. తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తెస్తాం. నా గెలుపు కోసం తెలంగాణలోని కార్యకర్తలు, నాయకులు ప్రత్యక్షంగా, పరోక్షంగా చేసిన కృషిని ఎన్నటికీ మరువను. ఉమ్మడి ఏపీ రెండు రాష్ట్రాలుగా విడిపోయినా.. తెలంగాణ, ఏపీ నాకు రెండు కళ్లు. రెండు ప్రాంతాల ప్రయోజనాలే లక్ష్యంగా టీడీపీ పని చేస్తోంది. తెలుగు జాతి ఐకమత్యంగా ఉండాలనే ఆలోచించా. ఆలోచిస్తుంటా. చివరి రక్తపు బొట్టు వరకూ తెలుగు జాతి కోసం పనిచేస్తా. తెలుగు జాతికి ఎన్టీఆర్ గౌరవం తెచ్చారు. కరణం, పటేల్ పట్వారీ వ్యవస్థలను రద్దుచేసి సంస్కరణలను తెచ్చారు. 2004 నుండి 20 ఏళ్ల పాటు తెలంగాణలో అధికారంలో లేకున్నా కార్యకర్తల్లో పట్టుదల తగ్గలేదు. టీడీపీపట్ల రోజురోజుకూ అభిమానం పెరుగుతోంది. తెలుగు జాతి ఉన్నంత వరకు తెలుగుదేశం జెండా ఈ ప్రాంతంపై రెపరెపలాడుతుంది. ఏ నాయకుడికీ ఇవ్వని గౌరవం తెలుగుజాతి నాకు ఇచ్చింది. ఉమ్మడి ఏపీలో తొమ్మిదేళ్లు సీఎంగా ఉన్నాను. పదేళ్లు ప్రతిపక్ష నేతగా ఉన్నా. నాకు మళ్లీ జన్మంటూ ఉంటే తెలుగుగడ్డపైనే పుడతాను.

- వివరాలు 2 లో..

## పొలిటికల్ పెన్‌కౌంటర్



పులివెందుల సెగ్మెంట్‌లో పర్యటిస్తున్న మాజీ ముఖ్యమంత్రి జగన్.. గ్రామగ్రామాన అభిమానులను కలుస్తున్నారు. ఒకవిధంగా ఓదార్పు అప్‌డేటెడ్ వర్షన్‌లా సాగుతోంది జగన్ పర్యటన. గ్రామాల్లో పార్టీ శ్రేణులను కలుస్తూనే.. అధైర్యపడవద్దని చెబుతున్నారు. పార్టీ ఉంటుందని, అందరం కలిసి ముందుకెళ్దామని ప్రామిస్‌లు చేస్తున్నారు జగన్.

పనీపాటు లేని జగను
మొదలెట్టెను నాటకం!
జనంలోన చేస్తున్నడు
అర్జీలతో ఖూటకం!!

అధికారం ఉన్ననాడు
పట్టలేదు సమస్యలు!
జనం జెల్ల కొట్టగానె
ఏరుతుండు కాగితాలు!!

ఫాలోయింగ్ చూపేందుకు
జగనువెన్ని డ్రామాలు!
దిగబడి ఎగబడుతుండ్రు
పెయిడు బ్యాచ్ జనాలు!

భజంత్రీల మేళమంత
చెదిరిపోయె.. తలో దిక్కు
కాలమెంత కఠినమాయె
లేకుండా.. చేసే దిక్కు!

-మహాదేవ

# నారా లోకేష్.. ది గ్రేట్!

- వాట్సప్ సమాచారంతో స్పందించిన విద్యా మంత్రి
- దివ్యాంగ విద్యార్థుల సమస్యకు చకచకా పరిష్కారం
- ఒక్క విద్యార్థి.. ఒక్క జీవో.. 24మందికి సీట్లు
- ఐఐటీ, ఎన్ఐటీ ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాలు
- లోకేష్ వేగానికి ఉబ్బితబ్బిబ్బవుతున్న విద్యార్థులు
- రుణం తీర్చుకోలేమంటూ సత్యదేవ్ కృతజ్ఞతలు

స్టాన్ ఫోర్డ్ వర్సిటీలో ఎంబీఏ చేసి చదువు విలువ తెలిసిన రాష్ట్ర విద్య, ఐటీ మంత్రి లోకేష్ చొరవతో 24మంది దివ్యాంగ విద్యార్థుల భవిష్యత్తే మారిపోయింది. ఓ విద్యార్థి తన దృష్టికి తెచ్చిన సమస్యపై లోకేష్ మెరుపు వేగంతో స్పందించి భావిభారత పౌరుల బంగారు భవిష్యత్తును భరోసానిచ్చారు. మంత్రి చొరవ ఫలితంగా దేశవ్యాప్తంగా పేరెన్నికగన్న ఐఐటీ, ఎన్ఐటీవంటి విద్యాసంస్థల్లో విద్యార్థులు ప్రవేశం పొందుతున్నారు. సమస్య తన దృష్టికి వచ్చిందే తడవు.. చకచకా పరిష్కారం వెతికారు లోకేష్. ఒక్క విద్యార్థి వాట్సాప్ సమాచారమిస్తే.. విద్యామంత్రి ఒక్క జీవో జారీ చేయిస్తే.. 24మంది దివ్యాం గులకు ఐఐటీ, ఎన్ఐటీ ట్రిపుల్ ఐటీల్లో ప్రవేశాలు దొరికాయి. లోకేష్ స్పందించిన తీరుకి విద్యార్థులు ఉబ్బి తబ్బిబ్బవుతున్నారు. అన్నా,నువ్వు చేసిన సాయం మాకలలను బతికించా యంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

4



## అన్నా.. నువ్వే మా హీరో!

- బవిద్యామంత్రికి దివ్యాంగుల కృతజ్ఞతలు
- బఅన్న రుణం తీర్చుకోలేమంటూ ఉద్వేగం
- బభాషకందని సాయమంటూ ప్రశంసలు

5 లో

అభివృద్ధికి రెండు రాష్ట్రాలూ కలిసి

# కృషిచేద్దాం

- రెండు తెలుగు రాష్ట్రాలకు అదే శ్రేయోదాయకం
- పరస్పర సహకారంతో అభివృద్ధి సాధిద్దాం
- సమస్యలకు సానుకూల చర్చలే సరైన పరిష్కారం
- ఏపీని విధ్వంసం చేసిన భూతం.. త్వరలోనే భూస్థాపితం
- తెదేపాకు యువరక్తం ఎక్కిస్తా..
- తెలంగాణ గడ్డమీద ఏపీ సీఎం చంద్రబాబు ఉద్ఘాటన

- వివరాలు 3 లో..

# మైత్రి మరింత దృఢంగా..

- జనసేన అగ్రనేతతో తెదేపా రాష్ట్ర అధ్యక్షుడి భేటీ
- రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా బలమైన అడుగులు
- ప్రజాక్షేత్రంలో కూటమి సుస్థిరం కావాలి
- భేటీలో పల్లా -పవన్ కల్యాణ్ సంయుక్త నిర్ణయం

6 లో





# టీడీపీ అజరామరం

హైదరాబాద్ (చైతన్య రథం): తెలుగుజాతి ఉన్నంత వరకు తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ఉంటుందని టీడీపీ జాతీయ అధ్యక్షులు, ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తెస్తామన్నారు. నాలుగోసారి ముఖ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత తొలిసారి హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌కు చంద్రబాబు వచ్చారు. నాయకులు, కార్యకర్తలు చంద్రబాబుకు ఘన స్వాగతం పలికారు. అనంతరం చంద్రబాబు కార్యకర్తల ను ఉద్దేశించి మాట్లాడారు. "నా గెలుపు కోసం తెలం గాణలోని కార్యకర్తలు, నాయకులు ప్రత్యక్షంగా, పరోక్షంగా పనిచేశారని అభినందిస్తూ, ఎన్టీఆర్ టీడీపీని స్థాపించింది తెలంగాణ గడ్డపైనేనని గుర్తు చేశారు. అధికారం కోసం ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రాలేదని, తెలుగుజాతికి అన్యాయం జరుగుతుంటే కాపాడుకోవాలన్న ఉద్దేశంతోనే రాజకీయాల్లోకి వచ్చారని, ప్రజల సమక్షంలోనే పార్టీకి తెలుగుదేశం అని నామకరణం చేశారని చెప్పుకొచ్చారు. ఇక్కడి కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే టీడీపీకి తెలంగాణ గడ్డపై పూర్వవైభవం కనిపిస్తోందన్నారు. 'ఉమ్మడి ఏపీ రెండు రాష్ట్రాలుగా విడిపోయింది. తెలంగాణ, ఏపీ నాకు రెండు కళ్లు లాంటివి. రెండు ప్రాంతాల ప్రయోజనాలే లక్ష్యంగా టీడీపీ పని చేస్తోంది. తెలుగు జాతి ఐకమత్యంగా ఉండాలనే ఆలోచించా. చివరి రక్తం బొట్టు వరకూ తెలుగు జాతి కోసం పనిచేస్తా'నని ఈ సందర్భంగా ఏపీ ముఖ్య మంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

### తెలుగుజాతి ఉన్నంత వరకూ టీడీపీ ఉంటుంది

తెలుగు జాతికి ఎన్టీఆర్ గౌరవం తెచ్చారు. తెలుగు వారిని ప్రపంచానికి చాటి చెప్పి ఆత్మగౌరవాన్ని పెంచా రు. కరణం, పటేల్ పట్వారీ వ్యవస్థలను ఎన్టీఆరే రద్దు చేసి అనేక సంస్కరణలను తెలంగాణ ప్రజల కోసం తీసుకొచ్చారు. పటేల్, పట్వారీ వ్యవస్థలను రద్దు చేయ దంతో తెలంగాణ ప్రజలకు పూర్తిస్థాయిలో స్వాతంత్ర్యం వచ్చిందన్న సంతోషం ఎప్పటికీ ఉంటుందని చంద్ర బాబు వ్యాఖ్యానించారు. తెలుగురాష్ట్రాల్లో వెనకబడిన వర్గాలు బాగుపడ్డాయంటే అది ఎన్టీఆర్ చొరవతోనేనని గుర్తుచేసిన చంద్రబాబు, పరిపాలనలో అనేక సంస్కరణలు తెచ్చి సంక్షేమానికి నాంది పలికినట్లు వివరించారు. 2004 నుండి 20 ఏళ్ల పాటు తెలంగాణలో అధికారంలో లేకపోయినా కార్యకర్తల్లో పట్టుదల ఏమాత్రం తగ్గలేదన్నారు. టీడీపీ పట్ల కార్యకర్తల్లో రోజురోజుకూ అభిమానం పెరుగు తోందని.. నాయకులు పోయినా కార్యకర్తలు ఇప్పటికీ పసుపు జెండాని విడవలేదన్నారు. తెలుగు జాతి ఉన్నంత వరకు తెలుగుదేశం జెండా ఈ ప్రాంతంపై రెపరెపలాడుతుంది. తెలుగుజాతి ఉన్నంత వరకు ఎన్టీఆర్ ఉంటారని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు.

> 'ఏ నాయకుడికీ ఇవ్వని గౌరవం తెలుగుజాతి నాకు ఇచ్చింది. ఉమ్మడి ఏపీలో తొమ్మిదేళ్లు సీఎంగా ఉన్నాను. పదేళ్లు ప్రతిపక్ష నేతగా ఉన్నా. నాకు మళ్లీ జన్మంటూ ఉంటే తెలుగుగడ్డపైనే పుడతాను. తెలుగునేలపై నేను తిరగని ప్రాంతం లేదు. అదిలాబాద్ నుండి శ్రీకాకుళం వరకు తెలియని ఊరు లేదు. నా జీవితంలో చివరి రక్తం బొట్టు వరకూ ప్రజలకు ఏంచేయాలో చేస్తూనే ఉంటా'.

- తెలుగుజాతి ఉన్నంతవరకూ నిలిచి ఉంటుంది
- తెలంగాణ గడ్డపై టీడీపీకి పూర్వవైభవం తెస్తా
- తెలుగు రాష్ట్రాలు రెండూ.. నాకు రెండు కళ్లు
- మనం సాధించిన అభివృద్ధే ఇక్కడ కొనసాగుతోంది
- మళ్లీ జన్మంటూవుంటే తెలుగుగడ్డపైనే పుడతా
- టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు ఉద్వేగం

## ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ అగ్రనేతకు ఘనస్వాగతం



### ఎన్టీఆర్, పీవీ తెలుగుగడ్డపై పుట్టినవారే

'తెలుగుజాతి కూడా అనేక సంక్షోభాలను ఎదుర్కొంది. నాతోపాటు నాయకులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాం. అయినా తిరుగులేని శక్తిగా ఎదిగాం. నన్ను ఏ కారణం లేకుండా జైల్లో పెట్టారు. నా అరెస్టు సమయంలో హైదరాబాద్‌లో మీరు చూపించిన చొరవ మర్చిపోలేను. గచ్చిబౌలిలో లక్షలమంది వచ్చి మద్దతుగా నిలిచారు. నేను చేసిన అభివృద్ధికిగాను సంఘీభావం ప్రకటించారు. తెలుగుజాతి ఎప్పుడూ ఎన్టీఆర్‌ను మర్చిపోదని అన్నారు. దేశానికి దశదిశను చూపిన వ్యక్తి పీవీ నరసింహారావును మననం చేసుకున్న చంద్రబాబు, ఆర్థిక సంస్కరణలు అమలు చేయడంతో పాటు సంపద సృష్టి ఆయన కాలంలోనే ప్రారంభమైందని గుర్తు చేశారు. ఎన్టీఆర్, పీవీ తెలుగుగడ్డపైనే పుట్టారు. రాజకీయమంటే సొంత వ్యాపారం చేసుకోవడం, భావోద్వేగాలను రెచ్చగొట్టడం కాదు. ప్రజల జీవితాల్లో వెలుగులు తీసుకురావడం నిజమైన రాజకీయమని ఈ ఇద్దరు తెలుగు బిడ్డలు నిరూపించారని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

### ఎవరికీ ఇవ్వని గౌరవం తెలుగుజాతి నాకు ఇచ్చింది

'ఏ నాయకుడికీ ఇవ్వని గౌరవం తెలుగుజాతి నాకు ఇచ్చింది. ఉమ్మడి ఏపీలో తొమ్మిదేళ్లు సీఎంగా ఉన్నాను. పదేళ్లు ప్రతిపక్ష నేతగా ఉన్నా. నాకు మళ్లీ జన్మంటూ ఉంటే తెలుగుగడ్డపైనే పుడతాను' అని చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రాల సమస్యల పరిష్కారానికి త్వరలో కమిటీ వేస్తామని, రాజకీయాలు ఎలావున్నా జాతి ప్రయోజనాలే ముఖ్యం కావాలని బాబు సూచించారు. 'తెలుగునేలపై నేను తిరగని ప్రాంతం లేదు. ఆదిలాబాద్ నుండి శ్రీకాకుళం వరకు తెలియని ఊరు లేదు. నా జీవితంలో చివరి రక్తం బొట్టు వరకూ ప్రజలకు ఏంచేయాలో చేస్తూనే ఉంటా'నని చంద్రబాబు పేర్కొన్నారు. 'మొన్నటి ఏపీ ఎన్నికల్లో వినూత్నంగా ఆలోచించా. యువతకు అవకాశాలు కల్పించాను. ప్రజలు అద్భుత విజయాన్ని అందించారు. తెలుగుదేశం చరిత్రలో ఇంతటి విజయం మునుపెన్నడూ చూడలేదు. వచ్చిన సునామీలో నాటి విధ్వంసకర ప్రభుత్వం కొట్టుకుపోయింది. ప్రజాస్వామ్యంలో రాజులు, నియంతలు లేరు. విర్రవీగితే ఎక్కడికి పంపాలో ప్రజలకు తెలుసు. ప్రజలకు సేవకులమే తప్ప...పెత్తందారులం కాదు' అని బాబు వ్యాఖ్యానించారు. సీబీఎన్ 1995...2024 కాదు. 1995లో ఏవిధంగా పని చేశానో అదేవిధంగా చేస్తా. ఆకస్మిక తనిఖీలతో తెల్లవారుజామున తిరిగి సమస్యలు పరిష్కరించాను. శ్రమదానం, జన్మభూమితో పాటు ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం. సైబరాబాద్ నిర్మించి అమెరికా అధ్యక్షులు బిల్ క్లింటన్‌ను తీసుకొచ్చామని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు.





హైదరాబాద్ ఎన్టీఆర్ భవన్‌కు వచ్చిన టీడీపీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి తెలంగాణ టీడీపీ నేతలు, కార్యకర్తల ఘనస్వాగతం. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించిన చంద్రబాబు.



# అభివృద్ధికి రెండు రాష్ట్రాలూ కలిసి
# కృషిచేద్దాం

> ఉమ్మడి తెలుగు రాష్ట్రం వేరుపడినా.. కలిసి పనిచేస్తేనే లాభదాయకం. ఎలాంటి సమస్యలపైనైనా అన్నదమ్ముల్లా పోరాడి ఐకమత్యంగా ఉండాలి. కలిసి పనిచేస్తే రెండు రాష్ట్రాలు లబ్ధిపొందుతాయి. విభేదాలు, ఘర్షణల వల్ల నీళ్లు రావు. సమస్యలు పరిష్కారం కావు. అభివృద్ధి ముందుకెళ్లదు. విభేదాల వల్ల లాభంకంటే నష్టమే ఎక్కువ. సానుకూల చర్చల ద్వారానే ఎంతైనా శ్రేయోదాయకం. ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో వ్యవహరిస్తే అంతకంటే ఉత్తమం మరొకటి ఉండదు.



- రెండు తెలుగు రాష్ట్రాలకు అదే శ్రేయోదాయకం
- పరస్పర సహకారంతో అభివద్ధి సాధిద్దాం
- సమస్యలకు సానుకూల చర్చలే సరైన పరిష్కారం
- ఏపీని విధ్వంసం చేసిన భూతం.. త్వరలోనే భూస్థాపితం
- తెదేపాకు యువరక్తం ఎక్కిస్తా..
- తెలంగాణ గడ్డమీద ఏపీ సీఎం చంద్రబాబు ఉద్ఘాటన

హైదరాబాద్ (చైతన్య రథం): ఉమ్మడి తెలుగు రాష్ట్రం వేరుపడినా.. కలిసి పనిచేస్తేనే లాభదాయకమని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఎలాంటి సమస్యలపైనైనా అన్నదమ్ముల్లా పోరాడి ఐకమత్యంగా ఉండాలని ఆకాంక్షించారు. కలిసి పనిచేస్తే రెండు రాష్ట్రాలు లబ్ధిపొందుతాయన్న భావన వ్యక్తం చేశారు. నాల్గవసారి ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించిన తరువాత తొలిసారి హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్‌కు వచ్చిన చంద్రబాబు.. నేతలు, పార్టీ శ్రేణులు, అభిమానుల నుంచి అపూర్వ స్వాగతం అందుకున్నారు. చిరస్మరణీయ స్వాగతం పలికిన తెలంగాణను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఆత్మీయులను కలిసి అభినందనలు తెలియజేయాలని వచ్చాను. మీ అభిమానం చూస్తుంటే నాకు మరింత ఉత్సాహం వస్తుందని చంద్రబాబు ఆనందం వ్యక్తం చేశారు. టీడీపీ ముందు, తర్వాత తెలుగువారి చరిత్రను పరిశీలించవచ్చున్నారు. '1995 ముందూ, తరువాతగా హైదరాబాద్‌ను చూడాలన్నారు. 'హైటెక్‌సిటీతో హైదరాబాద్‌ను అభివృద్ధి చేశాం. నేడు హైదరాబాద్ దేశంలోనే నెంబర్‌వన్. ఇంతకంటే ఓ నాయకుడికి ఏంతృప్తి ఉంటుంది? ఔటర్‌రింగ్ రోడ్డు పనులు కూడా నాడు నేనే ప్రారంభించా. విమానాశ్రయాన్ని ముందు చూపుతో నిర్మించాం. నాలెడ్జ్ ఎకానమీకి నాంది పలికాం. నేడు నాలెడ్జ్ ఎకానమీకి చిరునామాగా హైదరాబాద్ నిలిచింది. తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, బీఆర్‌ఎస్ అభివృద్ధిని కొనసాగించాయి. ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి కూడా అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నారు' అని చంద్రబాబు వివరించారు. రెండు రాష్ట్రాల మధ్యనున్న సమస్యలు పరిష్కరించుకుందామని తానే రేవంత్‌రెడ్డికి లేఖ రాశానని, వేరుగావున్నా సమస్యలపై ఐకమత్యంగా పోరాడదామని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఏ సమస్య వచ్చినా జాతి ప్రయోజనాలను కాపాడటానికి తాను ముందుంటానని హామీ ఇచ్చారు. 'విభేదాలు, ఘర్షణల వల్ల నీళ్లు రావు. సమస్యలు పరిష్కారం కావు. అభివృద్ధి ముందుకెళ్లదు. విభేదాల వల్ల లాభంకంటే నష్టమే ఎక్కువ. సానుకూల చర్చల ద్వారానే ఎంతైనా శ్రేయోదాయకం' అని సూచించారు. ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో వ్యవహరిస్తే అంతకంటే ఉత్తమం మరొకటి లేదన్నారు. 'అభివృద్ధి రాజధానితో ప్రారంభమైతే రాష్ట్రం నలుమూలలకు విస్తరిస్తుంది. విభజన సమయంలో తెలంగాణతో ఏపీలో తలసరి ఆదాయం వ్యత్యాసం 35 శాతముంది. 2014 నుండి 2019 వరకు కష్టపడి 27 శాతానికి తగ్గించాను. తర్వాత వచ్చిన విధ్వంస ప్రభుత్వం వల్ల మళ్లీ 44 శాతానికి పెరిగింది. విభజనతో జరిగిన నష్టంకంటే గత ప్రభుత్వ పాలన వల్లే ఏపీకి ఎక్కువ నష్టం వాటిల్లిందని చంద్రబాబు వివరించారు. దేశంలోనే అత్యంత అధికంగా తలసరి ఆదాయంమున్న రాష్ట్రం తెలంగాణ. ఏపీ ఇబ్బందుల్లో ఉంది. మళ్లీ ఏపీని కూడా గట్టెక్కించే బాధ్యత తీసుకుంటామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. నాడు విజన్ గురించి మాట్లాడితే ఎగతాళి చేశారు... విజన్ 2020 అంటే 420 అని మాట్లాడారు. 2047 నాటికి మన దేశం ప్రపంచంలోనే నెంబర్-1గా ఉంటుంది. వికసిత్ భారత్‌లో నెంబర్‌వన్‌గా తెలంగాణ, ఏపీ ఉంటాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యోగాలు చేయడం కాదు, ఉద్యోగాలిచ్చే స్థాయికి రావాలని తెలుగు ప్రజలను కోరుతున్నాను. గ్లోబల్ సిటిజన్స్‌గా మన తెలుగుజాతి ఉంటుంది. అన్ని వ్యవస్థల్లో తెలుగుజాతి నెంబర్ వన్‌గా ఉండాలన్నదే నా ఆకాంక్ష అని చంద్రబాబు చెప్పుకొచ్చారు.

## పార్టీకి యువరక్తం ఎక్కిస్తా

పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలున్నారు... మళ్లీ యువతను ప్రోత్సహిస్తా. యువరక్తాన్ని ఎక్కిస్తాం. అధికారంలో ఉన్నా... ప్రతిపక్షంలో ఉన్నా ప్రజాపక్షానే ఉంటా. ఎన్టీఆర్ ట్రస్ట్‌ద్వారా పిల్లలకు చదువు, బసవతారకం కేన్సర్ ఆసుపత్రి ద్వారా సేవలందిస్తున్నాం. ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన తప్ప పెత్తనం చేయాలనే ఆలోచన ఎప్పుడూ రాలేదని చంద్రబాబు అన్నారు. ఇప్పుడు వేసే పునాదే మళ్లీ 30 ఏళ్లు పాటు ఉంటుంది. ఏపీలో పవన్ ముందుకువచ్చి వ్యతిరేక ఓటు చీలకూడదని చెప్పారు. నేను జైల్లో ఉన్నప్పుడు వచ్చి పొత్తు ప్రకటించారు. బీజేపీ కూడా ముందుకొచ్చి కలిసి పోటీ చేశాం. యువగళం, నిజం గెలవాలి కార్యక్రమాలు బాగా పనిచేశాయి. తెలంగాణ నుంచి ఎన్నికలముందు 70 రైళ్లలో వచ్చి ఓట్లు వేశారు. చిన్న పనులు చేసుకునే వారు కూడా వచ్చి ఓట్లు వేశారు. ఏ విధంగా వారి రుణం తీర్చుకోవాలో అర్థం కావడం లేదని ఈ సందర్భంగా వారి అభిమానాన్ని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు.

## భూతాన్ని పూర్తిగా భూస్థాపితం చేస్తాం

ఏపీలో సైకో కాదు... ఒక భూతం ఉంది. పెట్టుబడిదారులను ఆహ్వానిస్తే మీపై నమ్మకం ఉంది... కానీ మీ రాష్ట్రంలో ఒక భూతముందని అన్నారు. మీ ప్రజలు ఎప్పుడైనా వేరేవిధంగా ఆలోచిస్తే ఆ భూతం ముందుకు వస్తుందని అంటున్నారు. ఆ భూతాన్ని పూర్తిగా భూస్థాపితం చేసే బాధ్యత తీసుకున్నాం. అర్హతలేని వ్యక్తులు రాజకీయాల్లోకి వస్తే ఎలా ఉంటుందో గత పాలకులు చూపించారు. ఎటువంటి వ్యక్తి రాజకీయాల్లో ఉంటే బాగుంటుందో మరోసారి నిరూపించుకోవాల్సిన సమయమిది. ఈరోజే అన్నీ అయిపోవాలని చాలా మంది అనుకుంటున్నారు. ఖజానా ఖాళీ అయిపోయింది.. సమస్యల సుడిగుండంలో ఉన్నాం. అయినా నాకు ధైర్యం ఉంది. సంక్షోభంలో అవకాశాలు వెతుక్కోవడం నాకు అలవాటని సీఎం చంద్రబాబు నాయుడు విశ్వాసం వ్యక్తం చేశారు.








# నారా లోకేష్.. ది గ్రేట్!

- వాట్సప్ సమాచారంతో స్పందించిన విద్యా మంత్రి
- ఒక్క విద్యార్థి.. ఒక్క జీవో.. 24మందికి సీట్లు
- లోకేష్ వేగానికి ఉబ్బితబ్బిబ్బవుతున్న విద్యార్థులు
- దివ్యాంగ విద్యార్థుల సమస్యకు చకచకా పరిష్కారం
- ఐఐటీ, ఎన్ఐటీ ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాలు
- రుణం తీర్చుకోలేమంటూ సత్యదేవ్ కృతజ్ఞతలు

అమరావతి (చైతన్య రథం): స్టాన్ ఫోర్డ్ వర్శిటీలో ఎంబీఏ చేసి చదువు విలువ తెలిసిన రాష్ట్ర విద్య, ఐటీ మంత్రి లోకేష్ చొరవతో 24మంది దివ్యాంగ విద్యార్థుల భవిష్యత్తే మారిపోయింది. ఓ విద్యార్థి తన దృష్టికి తెచ్చిన సమస్యపై లోకేష్ మెరుపువేగంతో స్పందించి భావిభారత పౌరుల బంగారు భవిష్యత్తును భరోసానిచ్చారు. మంత్రి చొరవ ఫలితంగా దేశవ్యాప్తంగా పేరెన్నికగన్న ఐఐటీ, ఎన్ఐటీవంటి విద్యాసంస్థల్లో విద్యార్థులు ప్రవేశం పొందుతున్నారు. విజయవాడకు చెందిన దివ్యాంగ విద్యార్థి మారుతీ పృథ్వీ సత్యదేవ్ ఈ ఏడాది నిర్వహించిన జెఇఇ అడ్వాన్స్డ్ పరీక్ష దివ్యాంగుల కోటాలో 170వ ర్యాంకు సాధించాడు. ర్యాంకు ప్రకారం సత్యదేవ్‌కు చెన్నయ్ ఐఐటీలో సీటు రావాలి. అయితే దివ్యాంగ విద్యార్థులకు రాష్ట్ర ఇంటర్మీడియట్ అధికారులు జారీ చేస్తోన్న మార్కుల మెమోలో చాలాకాలంగా చేస్తున్న పొరపాటు దివ్యాంగ విద్యార్థులను ఇబ్బందుల్లోకి నెడుతోంది. అదే విషయాన్ని సత్యదేవ్ వాట్సప్ ద్వారా మంత్రి లోకేష్ దృష్టికి తెచ్చారు. స్పందించిన లోకేష్ దివ్యాంగుల కోటాలోని విద్యార్థులకు ఎట్టి పరిస్థితుల్లో అన్యాయం జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలంటూ ఉన్నతాధికారులను ఆదేశించారు.

విజయవాడకు చెందిన సత్యదేవ్ సాధించిన ర్యాంకు ప్రకారం జోసా కౌన్సిలింగ్ రౌండ్ -1లో ఐఐటీ మద్రాసులో సీటు కేటాయించారు. డాక్యుమెంట్ వెరిఫికేషన్‌లో ఇంటర్మీడియట్ మెమో అప్‌లోడ్ చేయమని అడిగారు. ఏపీ ఇంటర్మీడియట్

**లోకేష్ సర్, ఇంటర్ మెమోలోని సాంకేతిక సమస్య నా భవిష్యత్‌కు ప్రతిబంధకంగా మారింది. మీరు ఆదుకోవాలంటూ ఓ దివ్యాంగ విద్యార్థి చేసిన వాట్సప్ సమాచారం.. 24 మంది దివ్యాంగుల ఉన్నత చదువులకు రాచబాట వేసింది. చదువులకు విలువనిచ్చే విద్యాధికుడు విద్యామంత్రి కావడంతో.. సమస్యపై క్షణాల్లో స్పందించారు. సమస్య పరిష్కారం కోసం ఒక జీవోనే జారీ చేయించారు.**

బోర్డు నిబంధనల ప్రకారం దివ్యాంగులకు లాంగ్వేజ్ సబ్జెక్టులు రెండింటిలో ఒకదానికి మినహాయింపు ఉంది. దీని ప్రకారం సత్యదేవ్ సెకండ్ లాంగ్వేజ్ పరీక్ష రాయలేదు. కాని, ఇంటర్ 'ఏ' గ్రేడ్‌లో ఉత్తీర్ణత సాధించాడు. మినహాయింపు పొందిన లాంగ్వేజ్ సబ్జెక్టతో కలిపి మార్కుల మెమోలో 5 సబ్జెక్ట్ మార్కులు ఉంటాయి. మినహాయింపు పొందిన సబ్జెక్టుకు సర్టిఫికేట్‌లో ఇంటర్మీడియట్ బోర్డు ఎప్పటినుంచో 'ఈ' (ఎగ్జంప్షన్) అని మాత్రమే పేర్కొంటోంది. మద్రాసు ఐఐటీ ఇక్కడే అభ్యంతరం తెలిపింది. డాక్యుమెంట్ వెరిఫికేషన్‌లో సత్యదేవ్ మెమోలో కేవలం 4 సబ్జెక్టులు మాత్రమే ఉన్నాయని, మ్యాథ్స్ ఎ, మ్యాథ్స్ బిలను ఒకే సబ్జెక్ట్‌గా పరిగణిస్తున్నామని, అందువల్ల మీ ఇంటర్మీడియట్ పత్రాన్ని అంగీకరించబోమని సమాచారమిచ్చారు. దీనిపై సత్యదేవ్ ఐఐటీ మద్రాసును సంప్రదించగా, సెకండ్ లాంగ్వేజ్ సబ్జెక్టుకు సంబంధించిన సర్టిఫికెట్‌లో 'ఇ' స్థానంలో నిర్దిష్ట సంఖ్యా విలువ కలిగి ఉంటేనే కళాశాలలో ప్రవేశానికి అవకాశం కల్పిస్తామని చెప్పారు. తన కెరీర్ మొత్తం ఈ ఫలితంపై ఆధారపడి ఉంది. సమస్యనుంచి బయటపడటానికి సహాయం చేయాలంటూ జూన్ 22న మంత్రి లోకేష్‌కు వాట్సప్ మెసేజ్ చేశారు. వెంటనే స్పందించిన లోకేష్ ఐఐటీలో ర్యాంకు సాధించిన దివ్యాంగ విద్యార్థి పృథ్వీ సత్యదేవ్, అతని తండ్రి జయరామ్‌తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మినహాయింపు పొందిన సెకండ్ లాంగ్వేజ్ లో 'ఈ' (ఎగ్జంప్షన్)కి బదులుగా

***దివ్యాంగ విద్యార్థుల సమస్యకు చకచకా పరిష్కారం వెతికారు లోకేష్. ఒక్క విద్యార్థి వాట్సాప్ సమాచారమిస్తే.. విద్యామంత్రి ఒక్క జీవో జారీ చేయిస్తే.. 24మంది దివ్యాంగులకు ఐఐటీ, ఎన్ఐటీ ట్రిపుల్ ఐటీల్లో ప్రవేశాలు దొరికాయి. లోకేష్ స్పందించిన తీరుకి విద్యార్థులు ఉబ్బితబ్బిబ్బవుతున్నారు. అన్నా, నువ్వు చేసిన సాయం మా కలలను ఫలికించాయంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.***

మార్కులతో ఇంటర్మీడియట్ సర్టిఫికేట్ ఇవ్వాలని బోర్డు అధికారులకు ఆదేశించారు. ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు స్పందించి 'ఈ'ని కనిష్టంగా 35 మార్కులుగా పేర్కొంటూ.... మెమో జారీచేశారు. తీరా మార్కులతో సర్టిఫికెట్ తీసుకెళ్లిన విద్యార్థికి తాము దీనిని అంగీకరించబోమని, ఏపీ ప్రభుత్వం నుంచి జీఓ కావాలని మెలికపెట్టారు. ఇదే విషయాన్ని పృథ్వీ సత్యదేవ్ మళ్లీ మంత్రి లోకేష్ పేషీకి ఫోన్ ద్వారా సమాచారమిచ్చాడు. విషయం తెలుసుకున్న మంత్రి విద్యార్థుల భవిష్యత్ దెబ్బతినకూడదని, వెంటనే జీఓ విడుదల చేయాల్సిందిగా ఆదేశించారు. అవసరమైతే చెన్నయ్ ఐఐటీ అధికారులతో మాట్లాడాలని సూచించారు. వెంటనే ఆగమేఘాలపై జీఓ విడుదల చేశారు. దీంతో పృథ్వీ సత్యదేవ్‌కు ఐఐటీ మద్రాసులో సీటు లభించింది. ఈ జీఓ విడుదలతో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 24 మంది దివ్యాంగ విద్యార్థులకు జాతీయ స్థాయిలో ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిపుల్ఐటీ విద్యాసంస్థల్లో సీట్లు లభించాయి. తన భవిష్యత్తును కాపాడిన మంత్రి లోకేష్‌కు పృథ్వీ సత్యదేవ్‌తోపాటు దివ్యాంగ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. సకాలంలో లోకేష్ అందించిన సాయానికి తాము జీవితాంతం రుణపడి ఉంటామని ఉద్వేగంతో మంత్రికి కృతజ్ఞతలు చెబుతున్నారు. నేడు ఉండవల్లి నివాసంలో ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిపుల్ఐటీ విద్యాసంస్థల్లో ప్రవేశం పొందిన దివ్యాంగ విద్యార్థులను విద్యా, ఐటీ మంత్రి నారా లోకేష్ అభినందిస్తారు.

చైతన్యరథం

# అన్నా.. నువ్వే మా హీరో!

**విద్యామంత్రికి దివ్యాంగుల కృతజ్ఞతలు ◆ అన్న రుణం తీర్చుకోలేమంటూ ఉద్వేగం ◆ భాషకందని సాయమంటూ ప్రశంసలు**

అమరావతి (చైతన్య రథం): అధికారమిచ్చింది ప్రజాసేవకేగానీ లేనిపోని బంధనాలు సృష్టించి ఇబ్బందుల్లో నెట్టడానికి కాదని నిరూపించారు ఐటీ మంత్రి నారా లోకేష్. అధికార యంత్రాంగాన్ని పరుగులు తీయించి... ఇక తమ భవిష్యత్తు ముగిసిపోయిందనుకున్న 24మంది ప్రతిభావంతులైన దివ్యాంగ విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారు. నాయకుడంటే అధికార దర్పాన్ని ప్రదర్శించడానికి కాదని, ప్రజల సమస్యను తమ సమస్యగా భావించి అండగా నిలబడే సేవకుడని చేతల్లో నిరూపించారు. లోకేష్ చొరవ కారణంగా దేశవ్యాప్తంగా ఐఐటీ, ఎన్ఐటీవంటి ప్రఖ్యాత సంస్థల్లో సీట్లు సాధించిన దివ్యాంగ విద్యార్థులు తమ జీవితాంతం లోకేష్ అన్న సాయాన్ని గుర్తుంచుకుంటామని ఉద్వేగంతో చెబుతున్నారు. స్టాన్‌ఫోర్డ్‌లాంటి ప్రఖ్యాత సంస్థలో ఎంబిఎ చేసిన లోకేష్... చదువు విలువను గుర్తించి కష్టాల్లోవున్న విద్యార్థులకు బాసటగా నిలిచారు. వందలాదిమంది పోలీసు భద్రత నడుమ పరదాలమాటు నుంచి పాలన సాగించిన పాలక నియంతను చూసిన కళ్లతోనే.. అధికారం వచ్చిన మరుసటి రోజునుంచే అనుక్షణం ప్రజల్లోనేవుంటూ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్న యువనేతను విప్పారిన నేత్రాలతో చూస్తున్నారు. 'నువ్వే మా హీరో' అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు.

### మెసెజ్ పెట్టిన మరుక్షణం..

**- పృథ్వీ సత్యదేవ్, విజయవాడ**



మద్రాసు ఐఐటీ అధికారులు సీటు తిరస్కరించగానే ఏంచేయాలో పాలుపోలేదు. తీవ్రంగా ఆలోచించాను. 'ప్రజాదర్బార్'లో సమస్యలు వింటున్న లోకేష్ అన్న గుర్తొచ్చాడు. ఇంకేం ఆలోచించకుండా అన్నకు వాట్సాప్ మెసేజ్ పెట్టాను. అర్థగంటలో రిప్లై రావడంతో నన్ను నేనే నమ్మలేకపోయా. రోమాలు నిక్కబొడుచుకున్నాయి. సమస్య పరిష్కారమయ్యేవరకు పేషీ అధికారులు నిరంతరం ఫాలోఅప్ చేస్తూనే ఉన్నారు. సీటుపై ఆశలు వదులుకున్న నాకు లోకేష్ సర్ సాయంతో సీటు దక్కింది. ఇప్పుడు అన్నే నా హీరో. భగవత్సమానుడు. రాష్ట్ర విద్యామంత్రికి నిండుమనసుతో కృతజ్ఞతలు.

### కొండంత ఆత్మవిశ్వాసం..

**- తేజిత చౌదరి, తిరుపతి.**



లోకేష్ అన్న సాయం మాలో కొండంత ఆత్మవిశ్వాసం, ధైర్యం నింపింది. అంత సాయానికి ఎన్నిసార్లు కృతజ్ఞతలు చెప్పుకున్నా తక్కువే. సార్ చేసిన సాయంతో నా లక్ష్యాన్ని సాధించే మార్గం దొరికింది. సమస్య చెప్పగానే వెంటనే స్పందించడమే కాదు, ప్రభుత్వపరంగా అసాధారణ చర్యలు తీసుకున్నారు. ఐఐటీ గౌహతీలో కంప్యూటర్ సైన్స్‌లో చేరుతున్నా. ఇంజనీరింగ్ తర్వాత సివిల్స్ రాసి ప్రజలకు సేవచేస్తా. నా జీవితాన్ని మలుపుతిప్పిన లోకేష్ అన్న నాకు మార్గదర్శకుడు.

### భవిష్యత్తుకు బాటలు..

**- రఘునాథరెడ్డి, కడప.**



కౌన్సిలింగ్ అధికారులు కొర్రీ వేశాక ఇక నా భవిష్యత్తు ముగిసిపోయిందని ఏడ్చాను. లోకేష్ అన్న దృష్టికి సమస్య తీసుకెళ్లినపుడు 'నేనున్నాను. అధైర్య పడొద్దు. సమస్య పరిష్కరిస్తా'నని భరోసా ఇవ్వగానే ప్రాణం లేచొచ్చింది. భరోసా ఇచ్చినా భయంపోలేదు.కాని, నిరంతరం అధికారులతో మాట్లాడి జీఓ విడుదల చేసి మా భవిష్యత్తును కాపాడిన విధానం ఆవేగం ఇప్పటికీ నమ్మలేకపోతున్నా. నాకు కాలికట్ ఎన్ఐటీలో సీటొచ్చింది. ఈ ఆనందంలో నాకు నోట మాట రావడం లేదు. లోకేష్ అన్న చేసిన సాయం రుణం తీర్చుకోలేనిదే. జీవితాంతం గుర్తుపెట్టుకుంటా.

### గౌరవం పెరిగింది!

**-స్నేహిత, నెల్లూరు**



మంత్రిగా లోకేష్ అన్న ప్రతిస్పందించిన విధానం చూశాక – రాజకీయ నాయకులపై గౌరవం పెరిగింది. మాటల్లో చెప్పలేని సంతోషంతో ఉన్నా. తల్లిదండ్రులు నాకు జన్మనిస్తే.. లోకేష్ అన్న ఆ జన్మకు సార్థకత చూపించాడు. నాలాంటి ఎందరికో అండగా నిలిచాడు. జీవో ఇచ్చారని చెప్పగానే ఉద్వేగాన్ని ఆపుకోలేకపోయా. నా ఉన్నత చదువులకు ఢోకా లేదని చెప్పలేనంత సంతోషం కలిగింది. కౌన్సిలింగ్‌లో 3వ రౌండ్‌కే నాకు సీటొచ్చింది. ఎంటెక్ వరకూ చదువుకుని, సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్ కావాలని నా కల. మంచి పేరున్న కంపెనీలో జాబ్ కొట్టడమే లక్ష్యం. లోకేష్ అన్న సాయంతో నా కలను నెరవేర్చుకునే సంకల్పం బలపడింది. బాధ్యత పెరిగింది.



### లోకేష్ అన్న చొరవచూపకపోతే మా జీవితం ప్రశ్నార్థకమయ్యేది..

**- జ్యోతి, అనంతపురం**

సార్ సాయం చేయకపోతే మా భవిష్యత్ ప్రశ్నార్థకమయ్యేది. లోకేష్ అన్న ఇంతత్వరగా స్పందించి జీవో విడుదల చేస్తారని ఊహించలేదు. సార్ చొరవచూపకపోతే మాకు ప్రతిష్ఠాత్మకమైన కాలేజీకి వెళ్లే అవకాశం వచ్చేదికాదు. అన్న చేసిన సాయానికి జీవితాంతం నేను, నా కుటుంబసభ్యులు రుణపడి ఉంటాము. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అవ్వాలన్నది నా కల. నన్ను ఇంత దాన్ని చేసిన నా తల్లిదండ్రులను బాగా చూసుకోవాలి. నా చదువు ద్వారా సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలన్నదే లక్ష్యం.

### భవిష్యత్తుకు భరోసా

**-పి.నిష్మిత నెల్లూరు**

సీటు రాదని ఆశ వదిలేసిన సమయంలో లోకేష్ అన్న జీవో విడుదల చేసి మా భవిష్యత్‌ను కాపాడారు. ఉన్నతాధికారులతో మాట్లాడి యుద్ధప్రాతిపదికన సమస్య పరిష్కరించారు. ప్రఖ్యాత విద్యాసంస్థల్లో చదువుకునే అవకాశం కల్పించారు. మాపై అన్న పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం. నాగపూర్ ఎన్ఐటీలో ఇంజనీరింగ్ సీటొచ్చింది. బీటెక్ తర్వాత ఇంకా ఉన్నత చదువులకు వెళ్తా. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్నదే నా లక్ష్యం.

### దేవుడిలా ఆదుకున్నారు!

**-మోక్షశ్రీ , అనంతపురం**

ప్రఖ్యాత విద్యాసంస్థల్లో ఉన్నత చదువులు చదవాలన్న ఆశలు వదిలేసుకున్నాను. భగవంతుడే దిక్కు అనుకుంటున్న సమయంలో.. నారా లోకేష్ అన్న ఆదుకున్నారు. పై చదువులకు మార్గం చూపించారు.నాగపూర్ ఐఐటీలోకెమికల్ ఇంజనీరింగ్ సీటొచ్చింది. తర్వాత ఎంటెక్ చేసి మంచి జాబ్ కొట్టాలన్నదే లక్ష్యం.సార్ రుణం ఎప్పటికీ తీర్చుకోలేము. బాగా చదువుకుని నాకుటుంబానికి,మన రాష్ట్రానికి మంచిపేరు తెస్తా.

### తీర్చుకోలేని రుణమిది!

**- రాణి, కాకినాడ**

నారా లోకేష్ అన్న చేసిన సాయానికి జీవితాంతం రుణపడి ఉంటాను. మొదట మేము హోప్స్ వదిలేశాము. అన్న చొరవ చూపడంవల్లే సమస్య పరిష్కారమైంది. నాకు ఖరగ్‌పూర్ ఐఐటీలో సీటొచ్చింది.సివిల్ సర్వెంట్ అవ్వాలనుకుంటున్నాను. సమాజానికి సేవ చేయాలన్నదే నా లక్ష్యం. మా భవిష్యత్‌కు భరోసా కల్పించిన లోకేష్ అన్నకి థ్యాంక్స్ చెప్పుకుంటున్నా.

### వేగంగా స్పందించి భవిష్యత్తు కాపాడారు

**- రేష్మిత, ఎనికేపాడు**



ప్రభుత్వపరంగా వేగంగా స్పందించి మా చదువులకు ఆటంకం కలగకుండా భవిష్యత్తు కాపాడారు. లోకేష్ అన్న చేసిన సాయం జీవితంలో మర్చిపోలేం. నేను ఐఐటీలో చదువుకునేందుకు వెళ్తున్నానని మా అమ్మనాన్నలు చాలా సంతోషంగా ఉన్నారు. ఐఐటీ శ్రీసిటీలో నాకు సీటొ చ్చింది. ఇంజనీరింగ్ తర్వాత పైచదు వులు చదివి ప్రఖ్యాత కంపెనీల్లో ఉద్యోగం సాధించాలన్నదే నా లక్ష్యం.

### నా కలకు సాకారం

**- గోకుల్ సాయి, గుంటూరు**



ఉన్నత విద్యాసంస్థల్లో చదువుకోవాలనే నాకలను నారా లోకేష్ సాకారం చేశారు. ఆయనకు నేను, నా కుటుంబ ఎప్పటికీ రుణపడి ఉంటాము. అన్న చొరవ తీసుకోకపోతే మాకు సీట్లు వచ్చేవి కాదు. మా భవిష్యత్‌కు లోకేష్ అన్న కొండంత అండగా నిలిచారు. నాకు తాడేపల్లిగూడెం ఎన్ఐటీలో సీటొచ్చింది. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్నదే నా కల.

### అన్న చొరవ మర్చిపోలేం..

**-పిఎస్ భరద్వాజనాయుడు, తాళ్లవలస.**



మార్కులలిస్టు లోపాలపై అధికారులు అభ్యంతరం చెప్పాక తీవ్ర మానసిక వత్తిడికి గురయ్యాం. సీటు క్యాన్సిల్ అవుతుందేమోనని డీలాపడిపోయాయం. లోకేష్ అన్న పర్సనల్ కేర్ తీసుకుని సమస్య పరిష్కరించారు. అన్న చూపిన చొరవతో మాకు ధైర్యం వచ్చింది. సీటు వచ్చిందని సమాచారం వచ్చాక మా కుటుంబం మొత్తం ఆనందంలో మునిగిపోయింది. చదువు పూర్తయ్యాక లోకేష్ అన్నను స్ఫూర్తిగా తీసుకుని మంచి ఉద్యోగం సాధించి ప్రజలకు సేవచేస్తా.

## వీళ్లే.. ఆ మణిపూసలు!

అమరావతి(చైతన్యరథం): చదువు విలువ తెలిసిన ఉన్నత విద్యాధికుడిగా రాష్ట్ర విద్య, ఐటీ మంత్రి లోకేష్ స్పందించిన తీరుకు యువతరం జేజేలు పలుకుతోంది. దివ్యాంగ విద్యార్థుల సమస్యను అర్థం చేసుకుని.. క్షణాలమీద ప్రతిస్పందించిన తీరుకు.. పాతికమంది దివ్యాంగ విద్యార్థులు ఉన్నత భవిష్యత్‌కు బాటలేసుకోగలుగుతున్నారు. లోకేష్ చొరవ చూపించి తన శాఖనుంచి జారీ చేయించింది ఒక్క జీవోనే కావొచ్చు. ఆచిన్న సాయంతో దివ్యాంగ విద్యార్థులు ఉజ్వల భవిష్యత్‌కు బాటలేసుకుని.. తరువాతి తరానికి మార్గదర్శకులుగా.. లక్షలాదిమందికి సాయం చేయగల ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆశిద్దాం.ఉన్నత చదువులకోసం దేశంలోని అత్యున్నత విద్యాసంస్థలకు వెళ్తున్న 24మంది విద్యార్థులు..రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధిలో మణిపూసలవ్వాలని ఆకాంక్షిద్దాం. మంత్రి లోకేష్ విడుదల చేయించిన జీఓతో జాతీయస్థాయిలో సీట్లు సాధించిన విద్యార్థులు.

| | | |
|---|---|---|
| 1. | ఎం.పృథ్వీ సత్యదేవ్, విజయవాడ | ఐఐటీ, మద్రాస్. |
| 2. | ఎన్. స్నేహిత, నెల్లూరు | ఐఐటీ, కాన్పూర్. |
| 3. | ఎ.తేజిత చౌదరి, తిరుపతి | ఐఐఐటీ, గౌహతి. |
| 4. | పి.నిష్మిత, నెల్లూరు | ఎన్ఐటీ, నాగపూర్. |
| 5. | పి.రఘునాథరెడ్డి, విజయవాడ | ఐఐటీ, క్యాలికట్. |
| 6. | ఎంఎంఎన్ మణికంఠ, రాజమండ్రి | ఎన్ఐటీ, జలంధర్. |
| 7. | బి.విజయరాజు, పామర్రు | ఐఐటీ, తిరుపతి. |
| 8. | కె.ప్రశాంత్, కర్నూలు | ఎన్ఐటీ, సిల్చార్. |
| 9. | జి.కృష్ణసాయి సంతోష్, విజయవాడ | ఎన్ఐటీ, సూరత్‌కల్ |
| 10. | జి.వంశీకృష్ణ, రాజమండ్రి | ఎన్ఐటీ, వరంగల్. |
| 11. | వి.వేదచరణ్ రెడ్డి, కర్నూలు | ఐఐటీ, మద్రాసు. |
| 12. | నాయుడు రక్షిత్, నెల్లూరు | ఎన్ఐటీ, నాగాల్యాండ్. |
| 13. | ఇ.మహీధర్ రెడ్డి, పెనమలూరు | ఐఐటీ, ఇండోర్. |
| 14. | డి.మోక్షశ్రీ, అనంతపురం | ఎన్ఐటీ, నాగాల్యాండ్. |
| 15. | పి.దినేష్, రాజమండ్రి | ఎన్ఐటీ, కురుక్షేత్ర. |
| 16. | జె.మనోజ్ కుమార్, బి.కోట | ఐఐటీ, గోవా. |
| 17. | సిహెచ్ శివరామ్, నందిగామ | ఐఐటీ, అగర్తల |
| 18. | బి.అభిజిత్, విజయవాడ | ఎన్ఐటీ, అరుణాచల్‌ప్రదేశ్. |
| 19. | జి.రాణి, కాకినాడ | ఐఐటీ, ఖరగ్‌పూర్. |
| 20. | కె.గోకుల్ సాయి, గుంటూరు | ఎన్ఐటీ, తాడేపల్లిగూడెం. |
| 21. | ఎం.అభిలాష్, విజయవాడ | ఐఐటీ, తిరుపతి. |
| 22. | ఎం.అర్జున్ కుమార్, గుంటూరు | సెకండ్ రౌండ్‌కు దరఖాస్తు. |
| 23. | ఆర్ఎస్ భరద్వాజనాయుడు, తాళ్లవలస | ఎన్ఐటీ, సిల్చార్. |
| 24. | జి.రేష్మిత, ఎనికేపాడు | ఐఐటీ, తిరుపతి. |

# మైత్రి మరింత దృఢంగా..

- జనసేన అగ్రనేతతో తెదేపా రాష్ట్ర అధ్యక్షుడి భేటీ
- రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా బలమైన అడుగులు
- ప్రజాక్షేత్రంలో కూటమి సుస్థిరం కావాలి
- భేటీలో పల్లా -పవన్ కల్యాణ్ సంయుక్త నిర్ణయం

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన పార్టీ శ్రేణులమధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసి రాష్ట్రానికి అత్యంత ప్రయోజనం కలిగేలా వ్యవహరించాలని తెలుగుదేశం, జనసేన పార్టీలు నిర్ణయించాయి. జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆహ్వానం మేరకు తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు భేటీ శనివారం పొద్దుపోయిన తర్వాత ఆయన నివాసంలో గంట న్నరపాటు ఆత్మీయ సమావేశం సాగించారు. రాష్ట్ర ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి శ్రేణుల్లో ఎక్కడ పొరపొచ్చాలు లేకుండా నేతలు వ్యవహరించాలని ఇరువురు నిర్ణయించారు. రాష్ట్రంలో ప్రజలు రాక్షస పాలన అంత మొందించాలని కూటమికి ఇచ్చిన ఆదరణను మరింత బలోపేతం చేస్తూనే.. క్షేత్రస్థాయిలో వ్యవహరించాల్సిన అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ లక్ష్యం.. మోడీ ఆశీస్సులతో ఏర్పాటైన కూటమికి ప్రజలు అప్రతిహత విజయాన్ని అందించారని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. జన సైనికులు క్షేత్ర స్థాయిలో చూపించిన రణోత్సాహం, తెలుగు దేశం పార్టీ శ్రేణుల సమష్టి కృషి, బీజేపీ అభిమానుల ఆదరణ సమష్టిగా రాష్ట్ర ఓటర్ల తీర్పులో ప్రతిబింబించిందని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. భారీ విజయాన్ని కట్టబెట్టిన ప్రజల తీర్పునకు అనుగుణంగా సుదీర్ఘకాలం మైత్రి కొనసాగేలా క్షేత్ర స్థాయిలో చర్యలుండాలని ఇరువురి నేతల ఆకాంక్షించారు. దీనికి అనుగుణమైన కార్యాచరణ రూపొందించుకుని నిరంతరం పర్యవేక్షించుకోవాలని నిర్ణయించారు.

ఎక్కడైనా బేధాభిప్రాయాలు తలెత్తుతాయన్న సూచనలు కనిపించిన వెంటనే సరిదిద్దేలా మార్గదర్శకాలు ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. రాష్ట్ర ప్రజలకు మంచి పరిపాలన ఇవ్వడం ద్వారా గత పాలనలో జరిగిన అరాచకాన్ని ప్రజలు మరింత అవగతం చేసుకునేలా కూటమి శ్రేణులు వ్యవహరించాలని తెదేపా, జనసేనలు నిర్ణయించుకున్నాయి.



## బాలిక హత్య బాధాకరం

**హంతకులను వదిలేది లేదు: హోంమంత్రి అనిత**

అమరావతి (చైతన్య రథం): అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలంలో మైనర్ బాలికను హత్య చేసిన నిందితుడిని పట్టుకొని తగిన శిక్ష విధిస్తామని హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ఇంట్లో ఉన్న తొమ్మిదేళ్ల బాలికను అదే గ్రామానికి చెందిన 26 ఏళ్ల యువకుడు దారుణంగా హత్య చేసిన సంగతి తెలిసిందే. నిందితుడు ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. నిందితుడి ఆచూకీ కోసం పోలీస్ బృందాలు రంగంలోకి దిగాయని వెల్లడించారు. సంఘటనపై సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ తనను వివరాలు అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వపరంగా అవసరమైన సాయాన్ని అందిస్తామన్నారు. బాలిక హత్య వెనుక పోలీసుల నిర్లక్ష్యం ఉంటే కచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నామని హోంమంత్రి స్పష్టం చేశారు.

## పీఎస్సార్ చక్కర్లు!

అమరావతి (చైతన్య రథం): ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసేందుకు ఏపీ మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ పీఎస్‌ఆర్ ఆంజనేయులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అపాయింట్‌మెంట్ లేదని సీఎంవో అధికారులు చెప్పినా, ఆదివారం హైదరాబాద్‌లోని సీఎం ఇంటిచుట్టూ చక్కర్లు కొట్టారు. అపాయింట్మెంట్ లేకపోవడంతో సీఎం ఇంటి గేటుదగ్గరే పీఎస్‌ఆర్‌ను భద్రతా సిబ్బంది వెనక్కి పంపేసింది. వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నిబంధనలకు విరుద్ధంగా చెలరేగిపోయారన్న తీవ్ర ఆరోపణలు ఆయనపై ఉన్నాయి. ఎన్నికల విధుల్లో అవకతవకలకు పాల్పడ్డారన్న అభియోగాలపై ఆంజనేయులును ఎన్నికల సంఘం తప్పించింది. ఎన్నికల సంఘం చర్యలు తీసుకున్న తరువాత కూడా అనధికారికంగా వైకాపాకు ఆయన సేవలు అందించారన్న ఆరోపణలు ఎదుర్కొన్నారు.

## తితిదే పరిపాలనా భవనంలో సోదాలు
## కొనసాగుతున్న 'విజిలెన్స్'



తిరుపతి (చైతన్య రథం): చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి రాగానే తితిదేనుంచి ప్రక్షాళన మొదలుపెట్టింది. ఐదేళ్ల జగన్ ఏలుబడిలో తితిదేలో చోటుచేసుకున్న అక్రమాలపై విజిలెన్స్ బృందాలు విచారణ కొనసాగిస్తున్నార్నుయి. ఆదివారం సైతం 40మంది అధికారులతో కూడిన ప్రత్యేక బృందం తితిదేలో సోదాలు నిర్వహించింది. విజిలెన్స్ ఎస్పీ కరీముల్లా షరీఫ్ అధ్వర్యంలో తితిదేలోని వివిధ విభాగాల్లో అక్రమాలపై ఆరా తీశారు. పరిపాలనా భవనంలోని వివిధ శాఖల దస్త్రాలను పరిశీలించి, స్థానికుల నుంచి సమాచారం సేకరించారు. విజిలెన్స్ విచారణ మరో పదిరోజుల పాటు కొనసాగనుంది. విజిలెన్స్ అధికారులను భాజపా నేత నవీన్ కుమార్‌రెడ్డి కలిసి, వైకాపా పాలనలో చోటు చేసుకున్న అక్రమాలపై ఆధారాలను అందజేశారు. తితిదే గత చైర్మన్లు వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకరరెడ్డిల హయాంలో నిబంధనలను అతిక్రమించి నిధుల కేటాయించడం, ఇంజినీరింగ్ పనులు చేపట్టడంపై విజిలెన్స్ అధికారులు కూపీ లాగుతున్నారు. శ్రీవాణి టికెట్ల కేటాయింపుతోపాటు, ట్రస్టు నిధుల వినియోగంపైనా విజిలెన్స్ ఆరా తీస్తోంది. మొత్తంగా వైకాపా హయాంలో తితిదేలో సాగిన అక్రమాలను వెలుగులోకి తెచ్చేందుకు రాష్ట్రస్థాయి విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం పది రోజులుగా తనిఖీలు చేస్తోంది. ఇప్పటికే ఒక విడత తనిఖీల్లో కొంత సమాచారం రాబట్టిన విజిలెన్స్, మరో పది రోజులు విచారణ కొనసాగిస్తారని సమాచారం. రెండు రోజులపాటు తిరుమలలోని పలు విభాగాల నుంచి వివరాలు సేకరించిన అధికారులు.. తిరుపతిలోని ప్రధాన కార్యాలయంతోపాటు ప్రింటింగ్ ప్రెస్‌లోని రికార్డులనూ పరిశీలించారని అంటున్నారు.

## జంగిల్ క్లియరెన్స్‌కు సీఆర్డీయే ఈసీ ఓకే!



అమరావతి (చైతన్య రథం): ఐదేళ్లపాటు వైకాపా ప్రభుత్వం రాజధాని అమరావతిపట్ల ప్రదర్శించిన నిర్లక్ష్యాన్ని తుడిచేసి కొత్త రూపునిచ్చే కార్యక్రమాన్ని ప్రజా ప్రభుత్వం మొదలెట్టింది. చిట్టడవిని తలపిస్తున్న రాజధాని అమరావతిలో కంప చెట్ల తొలగింపున పనులకు సీఆర్డీయే ఎగ్జిక్యూటివ్ కమిటీ (ఈసీ) ఆమోదం తెలిపింది. ఈ పనులకు సంబంధించి త్వరలోనే టెండర్లు పిలవనున్నారు. ప్రభుత్వం కొలువుదీరే ముందు జూన్‌లో ముఖ్యమైన ప్రాంతాల్లో కొంతమేర ముళ్ల కంపలు తొలగించి శుభ్రం చేశారు. 109 చ.కి.మీ. పరిధిలోని 673 ఎకరాల విస్తీర్ణంలో పనులు చేశారు. కరకట్ట రోడ్డు, అసెంబ్లీ, హైకోర్టు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఐఏఎస్ అధికారుల నివాస సముదాయాల భవనాలకు వెళ్లే మార్గాలను ఇప్పటికే శుభ్రం చేశారు. తాజాగా మంత్రి నారాయణ ఆదేశాలతో అమరావతి రూపురేఖలు మార్చేందుకు రూ.36.5 కోట్లతో పనులు చేపట్టాలని సీఆర్డీయే అంచనాలు సిద్ధం చేసింది. వారంలో టెండర్ల ప్రక్రియను పూర్తిచేసి, నెల రోజుల వ్యవధిలో పనులు పూర్తి చేయాలని గుత్తేదారులకు గడువు ఇవ్వనున్నారు. రాజధాని పరిధిలోని 29 గ్రామాల్లో పరిశుభ్రత పనులు మొదలు కానున్నాయి. భూసమీకరణలో భూములిచ్చిన రైతులకు సీఆర్డీయే రిటర్నబుల్ ప్లాట్లను ఇచ్చింది. అయితే, ముళ్లకంపలు పెరిగిపోవడంతో చాలామందికి తమ ప్లాట్ ఎక్కడుందో తెలియని పరిస్థితి. ప్లాట్లను మార్కింగ్ చేసి చూపించాలని రైతులు ఎన్నిసార్లు కోరినా, నాటి వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు. సీఆర్డీయే చేపట్టే స్వచ్ఛపనుల్లో భాగంగా ఎల్పీఎస్ లే ఔట్లలోనూ జంగిల్ క్లియరెన్స్ చేయనున్నారు.

## మంత్రి కొల్లు ప్రజాదర్బార్

అమరావతి (చైతన్య రథం): మచిలీపట్నంలో మంత్రి కొల్లు రవీంద్ర ప్రజాదర్బార్ నిర్వహించారు. మంత్రి రవీంద్రకు వివిధ సమస్యలపై ప్రజలు అర్జీలు సమర్పించారు. సమస్యలను సత్వరం పరిష్కరించాలని అధికారులను మంత్రి కొల్లు ఆదేశించారు. నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలున్నా ప్రజలకు తమ దృష్టికి తేవాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పీసీబీ డాక్యుమెంట్ల దగ్ధం కేసు దర్యాప్తు సాగుతోందన్నారు. ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారణ చేస్తు న్నామన్నారు. గత పాలకులు, అధికారులు అక్ర మాలకు పాల్పడ్డారని, రేపటినుంచి ఉచిత ఇసుక అందుబాటులోకి తెస్తున్నామన్నారు. 120స్టాక్ పాయింట్ల నుంచి ప్రజలకు ఉచిత ఇసుక అందిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.

### మంత్రి కొల్లు దిగ్భ్రాంతి

జగ్గయ్యపేట మండలం బూదవాడలో అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో ఉదయం బాయిలర్ పేలి ఒకరు మృతి చెందడంపై మంత్రి కొల్లు రవీంద్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గాయాలతో చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. క్షతగాత్రులలో నలుగురి పరిస్థితి విషమంగా ఉందని, వారికి మెరుగైన వైద్యం అందించాల న్నారు. ఘటనపై తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. బాధితుల కు ప్రభుత్వం అండగా ఉంటుందని, కంపెనీ నుండి కూడా పరిహారం ఇప్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

## జగన్నాథ రథయాత్రలో అపశృతి



పూరీ: ఒడిశాలోని పూరీలో విశ్వప్రసిద్ధ జగన్నాథుడి రథయాత్రలో అపశ్రుతి చోటు చేసుకుంది. రథం లాగుతుండగా తోపులాట జరగడంతో భక్తుడు ప్రాణాలు కోల్పోయాడు. దాదాపు 300మందికి పైగా గాయపడ్డారని తెలుస్తోంది. క్షతగాత్రులకు స్థానిక ఆస్పత్రులలో చికిత్స అందిస్తున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు పూరీ రాజు గజపతి దివ్యసింగ్ దేవ్ రథాలపై చెరాపహరా (బంగారు చీపురుతో రథాల ముందు ఊడ్చడం) పూర్తి చేశారు. సాయంత్రం 4 గంటలకు రథాలకు సారథులు, అశ్వాలు అమర్చి తాళ్లు కట్టారు. అనంతరం బలభద్రుని తాళధ్వజ రథం ముందుకు కదిలింది. తర్వాత కొద్ది సేపటికే భక్తుల మధ్య తోపులాట తలెత్తి అపశృతి చోటుచేసుకుంది.